ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
బుధవారం 30 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:17



## ఎమ్మెల్యే ధర్నా రాజకీయ నాటకం

### - బిజెపి ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**
కాంగ్రెస్ వైఫల్యాలు, ఇచ్చిన హామీలను కప్పిపుచ్చుకునేందుకే ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు రాజకీయ నాటకాలకు తెరతీస్తున్నారని బీజేపీ నాయకులు విమర్శించారు. పెద్దపల్లి పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.

మిగతా 2 లో

# భీమేశ్వరస్వామి ప్రత్యేక పూజలు చేసిన

## - మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్





**వేములవాడ,సెప్టెంబర్,29:ప్రజాజ్యోతి.**
ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంది.వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం కేవలం ఒక ఆలయం మాత్రమే కాదు. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక. తరతరాలుగా భక్తులు ఇక్కడికి వచ్చి రాజన్న స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు.అందుకే ఈ ఆలయ అభివృద్ధిని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుంటోంది.

మిగతా 2 లో

# ముఖ్యమంత్రి సభతో బి ఆర్ ఎస్ అడ్రస్ గల్లంతు



## - వేములవాడ రూరల్ అధ్యక్షుడు సోయినేని కరుణాకర్



**సిరిసిల్ల ,సెప్టెంబర్,29:ప్రజాజ్యోతి.**
బుధవారం రోజున సిరిసిల్ల ప్రాంతంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు లభి స్తున్న ప్రజాదరణను చూసి బిఆర్ఎస్, బీజేపీ నాయకులు తీవ్ర భయాందోళనలతో వణికి పోతున్నారని వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణా కర్ విమర్శించారు....చెక్కపల్లి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, ఫ్యాక్స్ చైర్మన్ వకుళభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

మిగతా 2 లో

# భీమేశ్వరస్వామి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

మొదటిపేజీ తరువాయి

మాటలకు మాత్రమే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చూపించాలన్నదే ప్రజాపాలన ప్రభుత్వ లక్ష్యం.వేములవాడను , భద్రాద్రి, కొండగట్టును , ధర్మపురిని , కాళేశ్వరం రాష్ట్రంలోని ఇతర ప్రముఖ దేవాలయాలను తీసుకున్నా అక్కడ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం గతంలో అనేక పోరాటాలు జరిగాయి. హైదరాబాద్ నుంచి వేములవాడ వరకు అనేక సందర్భాల్లో ప్రజలు, భక్తులు తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారుఆ పోరాటాలను, భక్తుల ఆకాంక్షలను మేము గౌరవిస్తున్నాం.ఈరోజు మన ప్రభుత్వం ఆ బాధ్యతను స్వీకరించి వేములవాడ ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతోంది.ఆలయ అభివృద్ధి అంటే కేవలం గుడి నిర్మాణం మాత్రమే కాదు.భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం ఉండాలి.అన్నదాన సత్రం ఉండాలి.గోశాల ఉండాలి.వసతి సౌకర్యాలు ఉండాలి.పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలు ఉండాలి.భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు ఉండాలనీ ప్రత్యేక కార్యాచరణ తో అభివృద్ధి చేస్తున్నాం..ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది.దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం మాత్రం ఎవరికీ మంచిది కాదు.ప్రతి ఒక్కరికీ తమ తమ దేవుళ్లపై విశ్వాసం ఉంటుంది. నాకు శివుడు ఆరాధ్య దైవం.మా ముఖ్యమంత్రి గారు చెప్పినట్టు శివుడు పేదల దేవుడు బీజేపీ నేతలు ఏనాడైనా ఓం నమః శివాయ అన్నారా..? అదే విధంగా ప్రతి ఒక్కరూ తమ తమ ఆరాధ్య దైవాలను భక్తితో కొలుస్తారు. ఇతరుల విశ్వాసాలను గౌరవించడం మన సంస్కృతి.ముఖ్యమంత్రి కూడా స్పష్టంగా చెబుతున్న విషయం ఇదే దేవుడిని రాజకీయాలకు ఉపయోగించుకోవడం కాదు; దేవాలయాలను అభివృద్ధి చేయడం మన బాధ్యత.తెలంగాణలో బోనాలు, బతుకమ్మ, జాతరలు, ఉత్సవాలు మన సంస్కృతిలో భాగం. బల్కంపేట ఎల్లమ్మ తల్లి, లాల్‌దర్వాజా అమ్మవారు, వేములవాడ రాజన్న, భద్రాద్రి రాముడు, కొండగట్టు ఆంజనేయ స్వామి ఇలా అన్ని దేవాలయాల పట్ల మనకు గౌరవం, విశ్వాసం ఉంది.ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ, ఆలయాలను అభివృద్ధి చేయడం ప్రభుత్వ బాధ్యత.వేములవాడ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, భక్తుల అవసరాలను కేంద్రంగా చేసుకుని ముందుకు వెళ్తాం.గతంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఎవరు ఏ మాటలు చెప్పినా ప్రజలు అన్నింటినీ గమనించారు. ఇప్పుడు మా ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా పనులు చేసి చూపించాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తోంది.పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఇప్పటికే ఆదేశించాం. నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా, నాణ్యతలో రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలి.వేములవాడను కేవలం తెలంగాణలోనే కాకుండా దేశవ్యాప్తంగా ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అందుకు అవసరమైన ప్రణాళికతో ప్రభుత్వం ముందుకు వెళ్తుంది.ముఖ్యమంత్రి శ్రీ రేవంత్



రెడ్డి నాయకత్వంలో, వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు అందరూ కలిసి పనిచేస్తే మరింత మంచి ఫలితాలు సాధించగలం.నేను మంత్రిగా, ప్రజాప్రతినిధిగా వేములవాడ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తుల సూచనలను తీసుకుని అవసరమైన పనులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయడానికి కృషి చేస్తాం.తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలి. రైతులు సుభిక్షంగా ఉండాలి. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి.రాజన్న స్వామి ఆశీస్సులు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# ఎమ్మెల్యే ధర్నా రాజకీయ నాటకం

మొదటిపేజీ తరువాయి

పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ పెంజర్ల రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానంద మాట్లాడుతూ.. కలెక్టరేట్ ఎదుట ఎమ్మెల్యే చేపట్టిన ధర్నా ప్రజల దృష్టిని మళ్లించేందుకేనని ఆరోపించారు. ఎస్ఐఆర్ పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించే ముందు పెద్దపల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ సర్పంచుల పరిధిలో ఎంతమంది ఓట్లు తొలగించారో గ్రామాల వారీగా ఆధారాలతో వెల్లడించాలని డిమాండ్ చేశారు. 2002లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ విధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఇప్పుడు అదే అంశంపై ఎన్నికల సంఘాన్ని విమర్శించడం సరికాదన్నారు. ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థ అని, నకిలీ, డబుల్, మరణించిన, వలస వెళ్లిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం సరిచేయడం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, మహిళలకు సాయం, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్, చిలివేరి సంపత్, సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్‌రావు, గర్రెపల్లి నారాయణస్వామి, వెల్లంపల్లి శ్రీను, జ్యోతిబాస్, తూడు రవి తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభతో బి ఆర్ ఎస్ అడ్రస్ గల్లంతు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌పై చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న అపూర్వ ఆదరణను బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. సభ విజవంతం కాకుండా చూడాలనే కుట్రతో, క్షేత్రస్థాయిలో తమ ఉనికి కోల్పోతామనే భయంతోనే బిఆర్ఎస్ నాయకులు ఉలిక్కిపడి చెక్కపల్లిలో ప్రెస్ మీట్ పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పనైపోయిందని, తమ నాయకుడు కేటీఆర్ పనైపోయిందని గ్రహించే తట్టా బుట్టా సర్దుకునే పరిస్థితి వచ్చి బిఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలను అన్ని విధాలా మోసం చేశారని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, ప్రతి ఊరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసి, విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడి ప్రజలను దగా చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదేనని, అసలైన ఫోర్ ట్వంటీ పార్టీ బిఆర్ఎస్ అని విమర్శించారు. పేదల పక్షపాతి పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ప్రజల మధ్య తిరుగుతూ సేవ చేసే నాయకుడు ఆది శ్రీనివాస్ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే ప్రతిష్టాత్మకమైన ఆరు గ్యారెంటీలతో పాటు 60కి పైగా సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. రైతులు ధర్నాలు చేయకముందే, అడగకముందే కాలువలకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడామని గుర్తుచేశారు. గతంలో ఎరువులు, విత్తనాల కోసం రైతులు చెప్పులు వరుసలో పెట్టే పరిస్థితులు ఉండేవని, కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా వేల సంఖ్యలో షాపులు పెంచి ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో కాకుండా ఏకకాలంలో రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత



ప్రయాణ సదుపాయం కల్పించి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపామని వివరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నియోజకవర్గంలో పగలు, రాత్రి తేడా లేకుండా కష్టపడుతూ అభివృద్ధి పనులను పరుగులు తీయిస్తున్నారని కొనియాడారు. గతంలోవిరిగిపోయినవంతెనలను పునరుద్ధరించడం, వెడల్పా టిడబుల్,రోడ్లవిస్తరణ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, మల్లేపల్లి రిజర్వాయర్ పనులు శరవేగం గా పూర్తి చేయిస్తున్నారని వివరించారు. ప్రతి గ్రామానికి రూ.15 లక్షల నుండి రూ.20 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేపడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో కూలిపోయిన బ్రిడ్జి పనులను సైతం పూర్తి చేయించి, పాత సర్పంచుల ని బకాయి బిల్లులను విడుదల చేయిస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో వేములవాడ అభివృద్ధిని గాలికొదిలేసిన బిఆర్ఎస్ నేతలు, నేడు రూ.245 కోట్ల కంటే ఎక్కువ నిధులతో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇకనైనా బిఆర్ఎస్, బీజేపీ నాయకులు తమ దోస్తీ విధానాలను, అసత్య ఆరోపణలను మానుకోవాలని, వైఖరి మార్చుకోకపోతే వేములవాడ రూరల్ మండల ప్రజలే వారికి తగిన విధంగా బుద్ధి చెబుతారని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. ప్రజాపాలన ప్రభుత్వానికి, ఆది శ్రీనివాస్ నాయకత్వానికి ప్రజల పూర్తి మద్దతు ఉందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రూరల్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ ఆత్మ కమిటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సామాన్య కార్యకర్త నుంచి మార్కెట్ చైర్మన్‌గా అవకాశం

## - ఎమ్మెల్యే విజయరమణారావుకు

## ఎల్లవేళలా కృతజ్ఞతలు: మార్కెట్ చైర్మన్.



**ఎలిగేడు, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

సామాన్య కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న తనపై నమ్మకం ఉంచి ఎలిగేడు మండల నూతన మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావుకు ఎల్లవేళలా కృతజ్ఞతగా ఉంటానని నూతన మార్కెట్ చైర్మన్ పోట్టాల రమేష్ తెలిపారు.ఎమ్మెల్యే విజయరమణారావు ఆశీస్సులతోనే తనకు ఈ పదవి దక్కిందని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేసే సామాన్య కార్యకర్తలకు కూడా తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయనేందుకు తనకు లభించిన మార్కెట్ చైర్మన్ పదవే నిదర్శనమని అన్నారు.పార్టీ కార్యకర్తల సంక్షేమం, రైతుల ప్రయోజనాలు, మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే విజయరమణారావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, పార్టీకి ఎల్లవేళలా అంకితభావంతో సేవ చేస్తానని పోట్టాల రమేష్ స్పష్టం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన ఎమ్మెల్యే విజయరమణారావుకు ఉమ్మడి ర్యాకల్ దేవ్ పల్లి, రాముల పల్లె గ్రామ సర్పంచ్ లు రమాదేవి సంపత్, సిద్ధి తిరుపతి గ్రామ ప్రజల తరఫున పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావుకు విప్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-29 ప్రజా జ్యోతి;**

ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరంగా, సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని వివిధ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కార్యాలయాల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ఫైళ్లు, రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ప్రజలకు అవసరమైన సమాచారం, సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని, ప్రజల సమస్యలను నిబంధనల మేరకు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్స్ కు రాచర్ల బొప్పాపూర్ విద్యార్థి..... పెద్దూరి అమర్....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎం శ్రీ జెడ్పిఎస్-ఎస్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి పెద్దూరు అమర్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ హనుమకొండలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి తమిళనాడులో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎన్నికయ్యాడు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ కిష్టారెడ్డి పి ఈ టి అక్బర్ తెలిపారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన పెద్దూరు అమరు బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లేంద్ర గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థి విద్యార్థుల బృందం అభినందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి సాధించిన విజయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



# వరి నుంచి ఆయిల్‌పామ్ వైపు

## ప్రతి రెండు నెలలకు ఆదాయం పొందుతున్న రైతు

**ఎలిగేడు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**



సంప్రదాయ వరి సాగు నుంచి ఆయిల్‌పామ్ సాగుకు మారిన ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన వావిలాల రాజేశ్వరి రావు విజయవంతమైన ఆయిల్‌పామ్ రైతుగా నిలుస్తున్నారు. తోట దిగుబడికి రావడంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ (ఎఫ్ఎఫ్‌బీ) విక్రయిస్తూ ఆదాయం పొందుతున్నారు.గతంలో వరి సాగు చేసిన రాజేశ్వరి రావు నీటి వినియోగం, సాగు ఖర్చులు, దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని ఆయిల్‌పామ్ సాగును చేపట్టారు. తోట స్థిరపడిన తర్వాత క్రమం తప్పకుండా దిగుబడి పొందే అవకాశం ఉండటం ప్రయోజనకరంగా ఉందని తెలిపారు. తోట పూర్తిస్థాయి దిగుబడికి వచ్చే వరకు అంతర పంటల ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం ఆయిల్‌పామ్ ఎఫ్ఎఫ్‌బీ ధర మెట్రిక్ టన్నుకు రూ.24,025గా ఉండటం రైతులకు ప్రోత్సాహకరమని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ తెలిపారు. అనుకూలమైన భూములు, నీటి వనరులు ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగు ద్వారా దీర్ఘకాలిక ఆదాయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజేశ్వరి రావు విజయగాథ వరి నుంచి ఆయిల్‌పామ్ సాగువైపు మారుతున్న రైతులకు ఆదాయ అవకాశాలను తెలియజేసే ఉదాహరణగా నిలుస్తోందన్నారు.

# దుమ్ముతో నిండిన పెద్దపల్లి రోడ్లు

## - చీపుర్లు పట్టి బీఆర్ఎస్ నాయకుల నిరసన

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి:**



పెద్దపల్లి పట్టణంలోని ప్రధాన రహదారులు దుమ్ము, ధూళితో నిండిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్ ఆరోపించారు. మంగళవారం ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం సమీపంలోని రోడ్డుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు చీపుర్లు పట్టి రోడ్లను ఊడ్చుతూ వినూత్న నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతూ.. మాతా శిశు కేంద్రం, ఆసుపత్రులు, జూనియర్ కళాశాల, పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో రోడ్లు దుమ్ముతో నిండిపోవడంతో చిన్నారులు, రోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో ప్రతిరోజూ రోడ్లను శుభ్రం చేసేవారని, ప్రస్తుతం పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని విమర్శించారు.కమాన్ రోడ్డు, జెండా రోడ్డు, సాగర్ రోడ్డు, కూనారం రోడ్డు, టీచర్స్ కాలనీ, బస్టాండ్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టి దుమ్ము, ధూళి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లైశెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, ఖదీర్‌ఖాన్, కౌన్సిలర్ వెన్నం సుజాత-రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

# యాసంగిలో సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోతున్నాయ్

## మల్కాపేట 9వ ప్యాకేజీ పనులను పూర్తి చేయాలి, బీజేపీ డిమాండ్

**కొనరావుపేట,సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)**



యాసంగిలో సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోతున్నాయని కొనరావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ,అన్నారు.మల్కాపేట రిజర్వాయర్ పరిధిలోని 9వ ప్యాకేజీ పనులను తక్షణమే పూర్తి చేసి, సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోనరావుపేట మండల కేంద్రంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. వచ్చే (యాసంగి) సీజన్‌కు సరిపడా సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 2023లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చకపోవడం విచారకరమన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలో కాల్వల (కెనాల్స్) నిర్మాణం పూర్తి కాకపోవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న కాల్వలు, రిజర్వాయర్ పనులను వేగవంతం చేయాలని కోరారు. నిర్లక్ష్యం వీడకుంటే రైతులకు మద్దతుగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీజేపీ మండల మండల ప్రధాన కార్యదర్శి బైరగోని సురేష్ గౌడ్,బీజేపీ ఉప అధ్యక్షులు చింతల పరుశు రాం , బూత్ అధ్యక్షులు పొన్నం మహేష్ పిల్లి వెంకట్, కాదర్ల వికాస్ , యశోద రాజు , గుండా శ్రీకాంత్,సామల గణేష్ వాసాల అభినయ్, జెట్టి శేషు , వేముండ్ల సాగర్ ,తాండ్ర ప్రతాప్ ,మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 30లోగా డిజిటల్ పంటల సర్వే పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి:**

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో డిజిటల్ పంటల సర్వేను సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. ప్రతి రైతు సాగు చేస్తున్న పంట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిజిటల్ పంటల సర్వే పురోగతిపై వ్యవసాయ శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా సర్వే పరిస్థితిని తెలుసుకున్నారు. సర్వేలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.సన్న రకం ధాన్యం సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం అందించే బోనస్‌కు డిజిటల్ పంటల సర్వే వివరాలు కీలకమని కలెక్టర్ తెలిపారు. సర్వే పూర్తికాకపోవడం వల్ల ఏ ఒక్క రైతు కూడా బోనస్ కోల్పోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతు సాగు వివరాలు సక్రమంగా నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ సర్వేను పూర్తి చేయాలని సూచించారు. గ్రామాల్లో ఎంపిక చేసిన వాలంటీర్ల పనితీరును పర్యవేక్షిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌తో పాటు మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు..

## - విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్, సెప్టెంబరు 29: (ప్రజా జ్యోతి)**

సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సహకారంతో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఎస్‌జీఎఫ్ వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్ పోటీలు మంగళవారం ఘనంగా ముగిశాయి. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు తదుపరి స్థాయి పోటీల్లోనూ మెరుగైన ప్రదర్శన కనబరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, నోడల్ ఆఫీసర్ శోభారాణి, జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ ప్రణయ్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన బిజెపి నాయకులు

**చొప్పదండి, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**



భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షు రాలు పెంచికాల రమాదేవి ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చొప్పదండి పట్టణంలోని అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు గుర్రాల నిర్మల రెడ్డి మాట్లాడుతూ సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ, ఆరోగ్యం, మహిళలకు సంబందించిన పథకాల గురించి పిల్లలకు వారి తల్లులకు వివరించారు.అంగన్వాడీ కేంద్రాలు బాల్యం లో ఉన్న పిల్లలను బడికి చేర్చే గొప్ప ప్రదేశమని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాలకు సేవ చేయాలనే లక్ష్యంతో 25 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సంక్షేమ పథకాలు క్రింది స్థాయి వరకు అందేలా నిరంతరం పని చేస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే అంగన్వాడి కేంద్రంలోని టీచర్లను, ఆయాలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం పిల్లలకు స్వీట్లు, పండ్లు పంపిణి చేసి అంగన్వాడీ టీచర్లను, ఆయాలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్ట కుమార్, బీజేవైయం జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేశ్, పెద్ది రేణుక, నూనె జ్యోత్స్న,బుర్ర లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్,పట్టణ అధ్యక్షుడు తూమ్ మధు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్

- ముఖ్య అతిథిగాపాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

-శాసన సభ్యులు ఆదిశ్రీనివాస్, నాయకత్వంలో

3వేల బైకులతో ముఖ్యమంత్రి సభకు భారీ స్వాగత ర్యాలీ

**వేములవాడ,సెప్టెంబర్,29:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణంలోని ఏం ఎల్ ఏ క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తూము అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు..ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ శాసనస భ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రేపు సాయంత్రం 4:00 గంటలకు సిరిసిల్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున రైతులు, మహిళలు, యువకులు, అభిమానులు,ప్రజలందరూ హాజరై విజయవంతం చేయాలి అని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించేందుకే ఈ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందనిఅన్నారు. వేములవాడ పట్టణంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ రాజన్న ఆలయానికి 250 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి ఆలయ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని రాజన్న ఆలయానికి వచ్చే లక్షలాదిమంది భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు ఆలయ పరిసరాలను ఆధ్యాత్మిక శోభతో తీర్చి దిద్దడం కోసం గుడి ముందర రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందని ఎప్పుడు భక్తులతో రద్దీగా ఉండే బద్ది పోచమ్మ ఆలయ విస్తర పనులు కూడా చేపట్టడం జరిగిందని వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ నాయకత్వంలో



వేములవాడ పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి విషయంలో దేశంలో ముందు వరుసలో ఉందని ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రజా శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి అని జిల్లా సీఎం పర్యటన ద్వారా ద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఊతం లభించనుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు విజన్ హై స్కూల్ విద్యార్థులు ఎంపిక: విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్

**కొత్తపల్లి సెప్టెంబర్ 29, (ప్రజా జ్యోతి)**

సోమ వారం డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజియన్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగిన 12 వ, జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో రేకుర్తిలోని విజన్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాలలో బంగారు , వెండి , కాంస్య పతకాలు సాధించడం పట్ల స్కూల్ కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ సంతోషం వ్యక్తం చేసి విద్యార్థులను అభినందించడం జరిగింది. అండర్ -10 విభాగంలో దీ. శివాన్స్ 200మీటర్స్ లో బంగారు పతకం,జ.పూర్ణ చందన్ లాంగ్ జంప్ లో కాంస్య పథకం సాధించాడు.మరియు.అండర్ -12 విభాగంలో +.సాయి తేజ లాంగ్ జంప్ లో బంగారు,400 మీటర్స్ లో కాంస్య పథకంలు , ఎఫ్ల.సాన్విక లాంగ్ జంప్ లో వెండి,300 మీటర్స్ లో కాంస్య పతకాలు గెలుపొందడం జరిగింది. ఈ విద్యార్థులు అక్టోబర్ 11,12 తేదీలలో అసిఫాబాద్, హైదరాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ సందవేణి వెంకట్ , ఇంచార్జ్ ప్రతిభ భారతి, పి .డి. శివ మణి, వరుణ్ కుమార్ ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల కబడ్డీ కి జిల్లా జట్టు ఎంపిక

**వేములవాడ,సెప్టెంబర్,29:ప్రజాజ్యోతి**

మంగళవారంరోజునవేములవాడ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో జూనియర్ బాలికల కబడ్డీ రాజన్న సిరిసిల్ల జట్టు ను ఎంపిక కొరకు జిల్లా వ్యాప్తంగా 100క్రీడాకారులు పాల్గొన్నారు. వచ్చే నెల 10నుండి 12వరకు భద్రాద్రికొత్తగూడెంలోనిర్వహించే రాష్ట్ర స్థాయి బాలికల జూని యర్ పోటీలో మన జిల్లా జట్టు ను ఈ రోజు ఎంపిక చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కబడ్డీ సంఘం ఉపాధ్యక్షులు సంపత్ రావు సిరిసిల్ల జిల్లా సంఘం అ ధ్యక్షులు మల్లారెడ్డి కార్యదర్శి తిరుపతి జాయింట్ కార్యదర్శి సోమినేని బాలు,జిల్లా కోశా ధికారి ప్రభాకర్ టౌన్,మండలం అధ్యక్షులు బొద్దు నారాయణ, బొద్దు రాములు,అనిల్ పి ఇ టి రవీందర్ రావు మదన్ సాయి అనూష రేణుక కావ్య సభ్యులు నాగరాజు సురేష్ పాల్గొన్నారు.





# పలుమార్లు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

- అక్రమ మైనింగ్‌పై కలెక్టర్ ఎందుకు స్పందించడం లేదు..?

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి :**

జిల్లాలో అక్రమ మైనింగ్‌పై పలుమార్లు ఫిర్యాదు చేసి ఆధారాలు అందించినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని శాంతానగర్ రెండో వార్డుకు చెందిన సానికొమ్ము రాంరెడ్డి ఆరోపిం చారు. ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతున్నా అధికారులు స్పందించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాంరెడ్డి మాట్లాడుతూ.. అక్రమ మైనింగ్‌కు సంబంధించిన ఆధారాలతో పలు మార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా చర్యలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. అక్రమంగా మట్టి, ఖనిజాల తవ్వకాలు జరిగిన ప్రాంతాలను అధికారులకు చూపించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు.అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తవ్వకాలు జరిగిన ప్రాంతాల్లో కొలతలు నిర్వహించాలని కోరారు. ఎంత పరిమాణంలో మట్టి, ఖనిజాలను తవ్వారు, ప్రభుత్వానికి ఎంత మేర ఆదాయ నష్టం వాటిల్లిందనే విషయాలను లెక్కించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరిగినట్లు విచారణలో తేలితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఫిర్యాదులు చేసి ఆధారాలు అందించిన తర్వాత వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. రాజకీయ నాయకులు, వారి పీఏల ఒత్తిళ్లకు




అధికారులు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం వ్యవహరించాలని సూచించారు.పోలీసు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్‌పై సమగ్ర విచారణకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను రాంరెడ్డి కోరారు. తాను ఇప్పటికే చేసిన ఫిర్యాదులపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. అక్రమ మైనింగ్‌పై తక్షణమే చర్యలు తీసుకోకపోతే ప్రజల తరఫున ఈ అంశాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# రేషన్ బియ్యానికి పాలిష్

## - బ్రాండెడ్ బియ్యంగా దందా - రైస్‌మిల్లుపై టూటౌన్ పోలీసుల మెరుపుదాడి
## - 306 క్వింటాళ్లు బియ్యం స్వాధీనం





**కరీంనగర్ క్రైం, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యానికే పాలిష్ పెట్టి సన్న బియ్యంగా మార్చి ప్రముఖ బ్రాండ్ల పేర్లతో మార్కెట్‌లోకి తరలిస్తున్న అక్రమ దందాపై కరీంనగర్ టూటౌన్ పోలీసులు కొరడా ఝులిపించారు. పద్మనగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని హనుమాన్ ఇండస్ట్రీస్ రైస్‌మిల్లుపై మంగళవారం పోలీసులు మెరుపుదాడి చేసి భారీగా పిడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. టూటౌన్ సీఐ సృజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మిల్లులో, మిల్లు ఎదుట నిలిపి ఉంచిన ట్రాలీ ఆటోలో తనిఖీలు నిర్వహించగా మొత్తం 306.88 క్వింటాళ్ల పిడీఎస్ బియ్యం పట్టుబడింది. దీంతోపాటు ట్రాలీ ఆటోను పోలీసులు సీజ్ చేశారు. మిల్లు యజమాని తొడుపునూరి కరుణాకర్ తన సిబ్బంది, సప్లయర్, డ్రైవర్ సహకారంతో లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సేకరించిన రేషన్ బియ్యాన్ని మిల్లులో పాలిష్ చేసి సన్న బియ్యంగా మార్చి బిపిటి, హెచ్‌ఎంటీ, నం.1 కర్నూల్, టమాటో గోల్డ్, జెఎస్‌ఆర్, కిసాన్, రాజా గోల్డ్, డబుల్ హౌస్, అన్నపూర్ణ తదితర బ్రాండ్ల పేర్లతో ప్యాకింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల సుమారు 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సేకరించినట్లు విచారణలో తేలినట్లు సీఐ తెలిపారు. పంచుల సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో 306.88 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు, అక్రమ దందాకు ఉపయోగించిన ట్రాలీ ఆటోను సీజ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

# రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## - తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ కొమటి రెడ్డి అశోక్ రెడ్డి

**కరీంనగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 29(ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి సామాజిక వర్గం అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రత్యేకంగా రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొమటి రెడ్డి అశోక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒక ప్రకటన దారా కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ రెడ్డి యూత్ ఆర్గనైజేషన్ తరఫున రాష్ట్రంలోని రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రెడ్డి సామాజిక వర్గంలో కూడా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు ఉన్నాయని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎంతోమంది విద్యను కొనసాగించలేక పోతున్నారని పేర్కొన్నారు. యువతకు సరైన ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక అవకాశాలు అందడం లేదని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి కుటుంబాల అభ్యున్నతికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, వైద్యాభివృద్ధి, ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను అమలు చేయాలని కోరారు. అలాగే ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల శాసనమండలి సభలో సబ్జెక్ట్ టీచర్లు, పలు విద్యా సమస్యలపై రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు, సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కులాల మధ్య విద్వేషాలు, అపోహలు లేకుండా ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. తెలంగాణలో రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు సహా అన్ని సామాజిక వర్గాల మధ్య శాంతి, సోదరభావం, సామాజిక సామరస్యం కొనసాగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవడంతో పాటు వారి పిల్లల విద్య, భవిష్యత్తుకు



మెరుగైన అవకాశాలు కల్పించే విధంగా తెలంగాణ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ప్రధాన విజ్ఞప్తిగా కొమటి రెడ్డి అశోక్ రెడ్డి పేర్కొన్నారు.

# సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం

**ముస్తాబాద్, సెప్టెంబర్ 29:(ప్రజా జ్యోతి):**

హిందూ దేవుళ్లను ప్రాంతాల వారీగా విభజించి మాట్లాడటం సరికాదంటూ బీజేపీ ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామ్‌చంద్రరావు పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. రాముడు ఉత్తరాదికి, శివుడు దక్షిణాదికి చెందినవారిగా సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు ఆ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. హిందూ దేవుళ్ల పట్ల విభజన ధోరణితో చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసోడి రమేష్, గుండవేణి తిరుపతి, చిట్నేని శ్రీనివాస్ రావు, మార్గాల వేణుగోపాల్, శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు కటకం మహేష్, ధీటి సత్తయ్యతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జూనియర్ కళాశాల షాపింగ్ కాంప్లెక్స్ అద్దె వివాదానికి తెరపడేనా..?

## - నెలకు రూ.12 వేల అద్దె ఖరారు- రూ.75 వేల అడ్వాన్స్

## - అద్దెకున్న వారే షాపులు నిర్వహించాలి - ఐదేళ్లకు ఒప్పందం







**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల షాపింగ్ కాంప్లెక్స్ అద్దె వ్యవహారం ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. ఏళ్ల తరబడి కొనసాగుతున్న అద్దె వివాదానికి పరిష్కారం చూపే దిశగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ నివేదిక ఆధారంగా కొత్త అద్దె విధానాన్ని ఖరారు చేసినట్లు సమాచారం. జూనియర్ కళాశాల డైరెక్టర్ ద్వారా ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు రావడంతో ఇకపై పారదర్శకంగా అద్దె ప్రక్రియను చేపట్టేందుకు కళాశాల యాజమాన్యం సిద్ధమవుతోంది. కొత్త విధానం ప్రకారం ఒక్కో షాపింగ్ కాంప్లెక్స్ భవనానికి నెలకు రూ.12 వేల అద్దెగా నిర్ణయించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. అదనంగా రూ.75 వేల అడ్వాన్స్ చెల్లించాల్సి ఉంటుందని, ఐదేళ్ల కాలానికి అగ్రిమెంట్ చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి సంవత్సరం అద్దెను ఆరు శాతం చొప్పున పెంచాల్సి ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా అద్దె ఒప్పందం ఎవరి పేరుపై ఉంటే వారే స్వయంగా షాపును నిర్వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.గతంలో అద్దె కాంట్రాక్టు ఒకరి పేరుపై ఉండగా, వాస్తవంగా షాపు నిర్వహణ మరొకరు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపించాయి. కొందరు తక్కువ అద్దెకు భవనాలను పొందిన అనంతరం వాటిని ఇతరులకు అధిక అద్దెకు ఇచ్చి లబ్ధి పొందుతున్నారనే విమర్శలు కూడా వచ్చాయి. దీంతో నిజమైన అర్హులకు అవకాశం దక్కడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

### 24 షాపులు సీజ్‌తో మొదలైన మార్పు

రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో 2001లో సుమారు రూ.18 లక్షల వ్యయంతో 24 షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను నిర్మించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. నిర్మాణానికి ముందుగా నిధులు సమకూర్చిన వారికి నిర్ణీత కాలానికి అద్దె ప్రాతిపదికన భవనాలను కేటాయించినట్లు సమాచారం.15 సంవత్సరాల కాలం పూర్తైన తర్వాత అద్దెను దశలవారీగా పెంచుతూ ఒప్పందాలను కొనసాగించినట్లు అధికారులు తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు ఒక్కో భవనానికి నెలకు రూ.5 వేల చొప్పున, తర్వాత మూడు సంవత్సరాలు రూ.5,500, చివరగా 2024 వరకు రూ.6 వేల చొప్పున అద్దె వసూలు చేసినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి వివరించారు.2024 మార్చి 31తో పాత అద్దె ఒప్పందం ముగియడంతో 2024 ఏప్రిల్ 1 నుంచి ఒక్కో భవనానికి నెలకు రూ.8 వేల అద్దె నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం బహిరంగ వేలం నిర్వహించి కొత్తగా అర్హులకు భవనాలు కేటాయించాలనే ఆదేశాలు వచ్చినట్లు చెప్పారు.అయితే అద్దెదారులు భవనాలను ఖాళీ చేయకపోవడంతో పలుమార్లు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. స్పందన లేకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇటీవల పోలీస్ బందోబస్తుతో మొత్తం 24 షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను సీజ్ చేసినట్లు వెల్లడించారు.

### ఇక నిబంధనలు కఠినం..

కొత్తగా ఖరారు చేసిన విధానంలో అద్దెకు తీసుకున్న వ్యక్తే షాపును నిర్వహించాలనే నిబంధనను ప్రధానంగా అమలు చేయనున్నారు. దీంతో అద్దెకు తీసుకున్న భవనాలను మరొకరికి అప్పగించడం లేదా అధిక అద్దెకు ఉప అద్దెకు ఇవ్వడం వంటి వ్యవహారాలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంది.అలాగే రూ.75 వేల అడ్వాన్స్, నెలకు రూ.12 వేల అద్దె, ఐదేళ్ల ఒప్పందం, ప్రతి సంవత్సరం ఆరు శాతం అద్దె పెంపు వంటి నిబంధనలను అమలు చేయనున్నారు. షాపుల కేటాయింపు ప్రక్రియలో నిబంధనలను స్పష్టంగా ప్రకటించి, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.గతంలో కొంతమంది మధ్యవర్తులు పాత అద్దెదారులను సంప్రదించి మళ్లీ షాపులు ఇప్పిస్తామంటూ డబ్బులు అడిగినట్లు ఆరోపణలు కూడా వినిపించాయి. ఈ నేపథ్యంలో కొత్తగా చేపట్టే అద్దె లేదా వేలం ప్రక్రియలో మధ్యవర్తుల ప్రమేయానికి అవకాశం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ఉంది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిటీ సూచనలు, జూనియర్ కళాశాల డైరెక్టర్ ద్వారా వచ్చిన ఉత్తర్వుల ఆధారంగా కొత్త విధానం అమలులోకి వస్తున్నందున, ఇకనైనా ఏళ్ల తరబడి కొనసాగుతున్న వివాదానికి శాశ్వత పరిష్కారం లభిస్తుందా అన్నది ఆసక్తిగా మారింది. ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అద్దెకు తీసుకున్న వ్యక్తే షాపును నిర్వహించేలా నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తే కాంప్లెక్స్ అద్దె వ్యవహారంలో కొత్త విధానం ఏర్పడే అవకాశం ఉంది.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు పూర్తి.

## -1600 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తు

## - బందోబస్తు విధులలో అప్రమత్తంగా ఉండాలి - భద్రతా విధులపై దిశానిర్దేశం జిల్లా ఎస్పీ మహేష్ బి .గితే.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కి విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో కళ్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నుందు సమావేశమైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణపై సమగ్ర దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, వీఐపీ భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, తదితర భద్రత అంశాలపై పలు సూచనలు చేస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా బందోబస్తు 12 సెక్టార్లుగా విభజించి సుమారు 1600 (అదనపు ఎస్పీ లు 02, డిఎస్పీ లు 15 , సిఐ/ఆర్ఐ 50 ఎస్ఐ/ఆర్ఎస్ఐ లు 148 , ఏఎస్ఐ/ హెడ్ కానిస్టేబుల్ 328 , కానిస్టేబుల్ లు 482 , మహిళ సిబ్బంది 121 , హోమ్ గార్డ్స్ 196 , బెటాలియన్ సిబ్బంది 60 , డిస్టిక్ గార్డ్స్ 190 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్త్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులకు,సిబ్బందికి కేటాయించిన డ్యూటీ పాయింట్స్ లలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని , ముఖ్యంగా పార్కింగ్ ప్రదేశాల్లో, ట్రాఫిక్ విధులలో ఉన్న సిబ్బంది ట్రాఫిక్ జామ్ కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా విధులు నిర్వహిచాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, వివిధ జిల్లాల నుండి వచ్చిన డిఎస్పీ లు, సిఐ లు, ఆర్.ఐ లు, ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రజాజ్యోతి

బుధవారం 30 సెప్టెంబర్ 2026

# మండల వార్డ్ మెంబర్ల కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 29(ప్రజా జ్యోతి):**

నూతనంగా ఏర్పడిన మండల వార్డ్ మెంబర్ల కమిటీ సుల్తానాబాద్ తాసిల్దార్ బషీరుద్దీన్ ఎస్సై చంద్రకుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ను పోలీస్ స్టేషన్ లో ఎస్సైని కలిసి శాలువాతో సన్మానం చేసిన అనంతరం మాట్లా డుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో చేస్తున్న కృషి తో పాటు ప్రజలకు అందిస్తున్న మెరుగైన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వార్డు సభ్యుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యుత్ తీగలకు తగిలి రెండు మేకలు మృతి

**ఎలిగేడు, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రానికి చెందిన న్యాతరి శంకర్‌కు చెందిన రెండు మేకలు ప్రమాదవశాత్తు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటనతో మేకల యజమాని న్యాతరి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మేకలు మృతి చెందిన తీరును పరిశీలించి, ప్రమాదానికి సంబంధించిన వివరాలను నమోదు చేసుకున్నారు. ఘటనకు గల కారణాలు, విద్యుత్ తీగల పరిస్థితిపై అధికారులు పరిశీలన చేపట్టారు. విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉండే ప్రాంతాల్లో ప్రజలు, పశువుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా విద్యుత్ లైన్లను ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం.. - మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గతంలో వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా రూ.100 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చినా, ఆ మేరకు అభివృద్ధి జరగలేదని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ నెహ్రూ వెంకట్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జగద్గురు ఆదిశంకరాచార్యుల మఠం సూచనలు, హిందూ ధర్మ సంప్రదాయాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా బాసరలో సరస్వతి అమ్మవారి ఆలయం, ధర్మపురిలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, కాళేశ్వరంలో ముక్తేశ్వరస్వామి ఆలయం, భద్రాద్రిలో శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ గోదావరి పుష్కరాల నేపథ్యంలో రూ.1,000 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భూములపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పేద విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి



తెలిపారు. ప్రభుత్వ హాస్టళ్లు, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు కాస్మోటిక్, డైట్ చార్జీలను పెంచినట్లు చెప్పారు. తాను జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్న సమయంలో సిరిసిల్ల ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ తన దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి గుర్తుచేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పలు సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దన్నారు. సిరిసిల్ల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 30న సిరిసిల్లలో నిర్వహించే బహిరంగ సభకు హాజరవుతున్నారని తెలిపారు. సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సూది రాజేందర్, మాజీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నెహ్రూ వెంకట్‌రెడ్డి, సర్పంచుల పూర్వ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ నాయకులు చేపూరి రాజేశం, గుప్తాం బండారి బాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గుర్రాల రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి, మారి శ్రీనివాస్‌రెడ్డి, సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ ఉన్నతాధికారులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మంగళవారం రోజున మల్టీ జోన్× ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్., వీ.బీ. కమలాసన్ రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్) ఓఎస్‌డీ ఐఎస్‌డబ్ల్యూ ,డైరెక్టర్ టీజిఐసీసీసీ , సీఎం భద్రత విభాగం ఎస్పీ చక్రవర్తి , జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే , కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు అనంతరం హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రిహార్సల్స్ నిర్వహించి, రూట్ క్లియరెన్స్, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల కాన్వాయ్ రాకపోకలు, బారికేడ్ల ఏర్పాటు తదితర భద్రతా చర్యలను క్షేత్రస్థాయిల పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు.





# శ్రీనగర్ వేదికగా థాంగ్-టా సమరం.. ఐపీఎస్ విద్యార్థుల సత్తా

**సుల్తానాబాద్, సెప్టెంబరు 29: (ప్రజా జ్యోతి)**

జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ వేదికగా జరుగుతున్న జాతీయ స్థాయి థాంగ్-టా మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్) విద్యార్థులు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న ఈ పోటీల్లో నలుగురు విద్యార్థులు వివిధ విభాగాల్లో బరిలోకి దిగారు. ఏ. అద్వైత్ 56 కేజీల విభాగంలో, ఎం. సంప్రీత్ 46 కేజీల విభాగంలో, కె. మైత్రి వరుణ్ 52 కేజీల విభాగంలో, టి. ధనుష్‌కుమార్ 56 కేజీల విభాగంలో పోటీల్లో పాల్గొంటున్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ తరపున తమ ప్రతిభను ప్రదర్శిస్తూ సత్తా చాటుతున్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడం పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొంటూ.. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తెలంగాణ రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ప్రజలకు అండగా నిలిచే వార్డు సభ్యుడు రాజు

## సీనియర్ నేత మదన్ రావు కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సాయం



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

ప్రజా ప్రతినిధిగా తన విధులను కర్తవ్య నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ కనగర్తి గ్రామ ఆరో వార్డు సభ్యుడు బండి రాజు ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వర్కుటి మదన్ రావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.3 వేల ఆర్థిక సాయం అందజేశారు.మంగళవారం మదన్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన బండి రాజు (మాజీ ఉపసర్పంచ్) ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన వార్డులో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా తన వంతు సహాయం అందించేందుకు ముందుంటానని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, కష్టసమయాల్లో ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.

**ఆపదలో ఆదుకోవడం అభినందనీయం**

ప్రజా ప్రతినిధిగా మాత్రమే కాకుండా తోటి మనిషిగా కూడా బండి రాజు ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమాన్ని ఆకాంక్షించే నాయకులు మరింతగా ప్రజాసేవలో రాణించాలని ఆకాంక్షించారు. తమ కష్టసమయంలో అండగా నిలిచిన మాజీ ఉపసర్పంచ్, ప్రస్తుత ఆరో వార్డు సభ్యుడు బండి రాజుకు మదన్ రావు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఆదుకునే మనస్తత్వం కలిగిన వ్యక్తి తమ వార్డు సభ్యుడిగా ఉండటం పట్ల వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి సుధాకర్, పర్లపల్లి కనకయ్య, కాలువ శ్రీనివాస్, పర్లపల్లి రవీందర్, పర్లపల్లి రాఘవులు, పర్లపల్లి శ్రీధర్, కాలువ రవీందర్, పర్లపల్లి ఐలయ్య, పర్లపల్లి రామస్వామి, కాలువ శ్రీకాంత్, బండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట జర్నలిస్టు మంత్రి కి విజ్ఞాపన పత్రం.....

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమారును జర్నలిస్టు సంఘం అధ్యక్షులు బుగ్గ కృష్ణ మూర్తి బాలచందర్ రెడ్డి ఆధ్వర్యంలో విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. తమకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బండారు బాలిరెడ్డి ముత్తయ్య పెంటాం శ్రీనివాస్ రవికాంత్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం, రాజ్యాంగ వ్యవస్థలపై కాంగ్రెస్ దుష్ప్రచారం:

## - డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ టౌన్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ అడ్డుకునే విధంగా వ్యవహరిస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ఆరోపించారు.కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్‌ను అభిశంసించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యవస్థల ప్రతిష్టను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. ఎన్నికల ఓటములకు గతంలో ఈవీఎంలను, ప్రస్తుతం స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఐ ఆర్) ప్రక్రియను కాంగ్రెస్ కారణాలుగా చూపుతోందని విమర్శించారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగబద్ధంగా ఎస్ఐ ఆర్ ప్రక్రియను నిర్వహిస్తోందని, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు, పత్రాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఒక పౌరుడికి ఒకే ప్రాంతంలో ఓటు హక్కు ఉండాలనే నిబంధనల మేరకు ఓటర్ల జాబితా సవరణ జరుగుతోందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్, రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్న ఆయన, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో రాజ్యాంగ పదవులను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ఎస్ఎస్ఆర్ అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా విజయం సాధించాయని గుర్తుచేస్తూ, ఎన్నికల కమిషన్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలను ప్రశ్నించారు.




రాముడు, శివుడి పేర్లను రాజకీయాల్లోకి తీసుకువచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని సునీల్ రావు విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కాశీ విశ్వనాథ్ ధామ్ పునర్నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు బండారి వేణు, బండ రమణారెడ్డి, మేకల వెంకటేష్, భూపతి రవీందర్, రామన్, నాంపల్లి శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, దేవసాని సత్యనారాయణ, సర్దార్ బల్విందర్ సింగ్, మహమ్మద్ ముజీబ్, పండుగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభ విజయవంతం చేయండి

## - డిసిసి ఉపాధ్యక్షుడు ముష్కం దత్తాద్రి గౌడ్..

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 30 బుధవారం సిరిసిల్లలో జరిగే బహిరంగ సభలో రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు కావున మండలంలోని మహిళలు యువకులు ఉత్సాహవంతులు అందరూ హాజరు కావాలని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ముష్కం దత్తాద్రి గౌడ్ కోరారు .కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాడని వేములవాడ గుడికి 250 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారు అదేవిధంగా జిల్లాకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ 2500 కోట్లతో మంజూరు చేశారు చేనేత కార్మికులకు ఎన్నో ఉపాధి కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు వెళు ్తన్నామని సిరిసిల్లలో జరిగే బహిరంగ సభకు తప్పక హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.



# అజ్మీరా తాండా, భూక్యా రెడ్డి తాండా ఉపాధి హామీ పనులు నిలిపివేయాలి

## - ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డికి వినతిపత్రం

**కోనరావుపేట,సెప్టెంబర్.29 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల పరిధిలోని మర్రిమడ్ల గ్రామ శివారులో ఉన్న అజ్మీరా తాండా, భూక్యా రెడ్డి తాండాలకు సంబంధించిన ఉపాధి హామీ పథకం (జు+టా) పనులను నిలిపివేయాలని కోరుతూ ఎంపీడీవో స్నిగ్ధ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.మర్రిమడ్ల గ్రామ శివారు పరిధిలో తలెత్తిన సమస్యల నేపథ్యంలో ఈ పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కుమ్మరి దిలీప్ కుమార్, బొల్లం శ్రీనివాస్, పాలక వర్గ సభ్యులు ఉల్లెందుల మధుకర్, అక్కెనపల్లి శేఖర్, అక్కెనపల్లి భాస్కర్, జింక అనోక్ తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ తయారీపై శిక్షణా కార్యక్రమం

**ఎలిగేడు సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

మండలంలోని గ్రామపంచాయతీల సమగ్ర అభివృద్ధికి అవసరమైన వికసిత్ గ్రామపంచాయతీ ప్లాన్ (ఎ+ఠ్రా) తయారీపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, వివిధ శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గ్రామాల ప్రస్తుత పరిస్థితులు, అందుబాటులో ఉన్న వనరులు, ప్రజల అవసరాలు, మౌలిక వసతులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను ఎలా రూపొందించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రాధాన్యతా అంశాలను గుర్తించి, వాటిని ప్రణాళికలో పొందుపరచే విధానాన్ని అధికారులు వివరించారు. అలాగే ాశీఎఖుశ్రీ మీఖజూ (సామాజిక పటం), =వంశీబతీఎవ మీఖజూ (వనరుల పటం) తయారీపై ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. గ్రామంలోని ప్రజల నివాస ప్రాంతాలు, సామాజిక పరిస్థితులు, ముఖ్యమైన ప్రదేశాలు, అందుబాటులో ఉన్న సహజ మరియు మౌలిక వనరులను పట రూపంలో గుర్తించి నమోదు చేసే విధానాన్ని వివరించారు. ఇందులో భాగంగా లాలపల్లి గ్రామానికి సంబంధించిన ాశీఎఖుశ్రీ మీఖజూ, =వంశీబతీఎవ మీఖజూలను పట రూపంలో తయారు చేసి ప్రదర్శించారు. ఈ శిక్షణ ద్వారా గ్రామ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఎ+ఠ్రాలను రూపొందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కరరావు, ఎంపి ఓ, బేరికిరణ్ , మండల సర్పంచులు కప్పల ప్రవీణ్, ఏలేటి వెంకట్రెడ్డి, రామిడి శైలజ, గోపు రజిత లక్ష్మారెడ్డి మద్దెల రమాదేవి సంపత్, సిద్ది తిరుపతి, కవంపల్లి బాపయ్య, పల్లెర్ల వెంకటేష్, జేఈ రాజ్ కుమార్, టీఏ రంజిత్ కుమార్, పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు

## 550 మంది పోలీసులతో భద్రత..ట్రాఫిక్ మళ్లింపులు

**కరీంనగర్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేడు కరీంనగర్‌లో పర్యటించనున్న నేపథ్యంలో పోలీస్ కమిషనరేట్ లో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) భవన ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొననున్నారు.ఈ నేపథ్యంలో జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా రానున్నందున హెలిప్యాడ్, కాన్వాయ్ మార్గాలు,పాత కలెక్టరేట్,నూతన ఐడీఓసీ పరిసరాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. కమిషనరేట్ పరిధి నుంచి సుమారు 550 మంది పోలీస్ అధికారులు,సిబ్బందిని బందోబస్తు విధుల్లో నియమించారు. కార్యక్రమ ప్రాంగణాల్లో యాక్సెస్ కంట్రోల్ అమలు చేస్తూ అనుమతి ఉన్నవారినే లోపలికి అనుమతించనున్నారు. మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేసి,అధికారిక పాస్‌లు ఉన్నవారికి మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా ప్రతిమ థియేటర్ నుంచి మమత థియేటర్ వరకు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి, అవసరమైన ప్రాంతాల్లో వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించనున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రిజర్వ్ బలగాలు, ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు సీపీ తెలిపారు. ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులను గమనించి పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.







# కాట్నపల్లి జంక్షన్ ఏర్పాటుకు ముందడుగు

## సర్పంచ్ కాంపల్లి సతీష్ పట్టుదల ఫలితం..

## అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**సుల్తానాబాద్, సెప్టెంబరు 29 (ప్రజా జ్యోతి) :**

కాట్నపల్లి నుంచి కోమండ్లపల్లికి వెళ్లే మార్గంలో కాట్నపల్లి కాడ వద్ద జంక్షన్ ఏర్పాటు చేయాలన్న నీరుకుళ్ల సర్పంచ్ కాంపల్లి సతీష్ పట్టుదల ఫలించనుంది. జంక్షన్ ఏర్పాటు దిశగా జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది. సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి కాట్నపల్లి కాడ వద్ద జంక్షన్ ఏర్పాటు చేయాలని సతీష్ ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లారు. గ్రామపంచాయతీలో తీర్మానం చేసి సంబంధిత శాఖలకు ప్రతిపాదనలు అందజేశారు. ఈ మార్గంలోని యూటర్న్ వద్ద వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడటంతోపాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో జంక్షన్ అవసరాన్ని వివరించారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సైతం ఈ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించారు. ఇటీవల మంత్రి పర్యటన సందర్భంగా కూడా సమస్యను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో కాట్నపల్లి జంక్షన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆర్‌అండ్‌బీతో పాటు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జంక్షన్ ఏర్పాటుతో ప్రమాదాల నివారణతోపాటు వాహనాల రాకపోకలు సులభతరం కానున్నాయని సర్పంచ్ సతీష్ తెలిపారు. తమ సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడటంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**చొప్పదండి, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

బిజెపి చొప్పదండి మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద హిందువుల మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ రామేశ్వరం నుంచి కేదార్నాథ్ వరకు, కాశీ నుంచి భద్రాద్రి వరకు భారతీయులఆధ్యాత్మిక విశ్వాసాల్లో శివుడు, శ్రీరాముడు విడదీయరాని దైవ స్వరూపమని అన్నారు. శివుడు పేదల దేవుడు, శ్రీరాముడు ధనికుల దేవుడు అన్నట్టుగా మాట్లాడటం ద్వారా సమాజంలో విభజనకు దారితీసేలా ప్రయత్నాలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. ఓట్ల కోసం దేవుళ్లను, భక్తులను, ప్రాంతాలను విభజించే రాజకీయాలకు స్వస్తి పలకాలని అన్నారు. దేశంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ పాలనలో కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలుకొనసాగాయని బీజేపీ నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా దక్షిణాది–ఉత్తరాది, ద్రావిడ–ఆర్య వంటి విభజన చర్చలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించారని వారు విమర్శించారు. హిందువుల విశ్వాసాలను విభజించడానికి ప్రయత్నించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూడటం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాముడు, శివుడు ఎవరికో ఒక వర్గానికి చెందిన దేవుళ్లు కాదు అని, భారతీయుల ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. తెలంగాణలో భద్రాద్రి శ్రీరాముడు, శ్రీశైలం మల్లన్న, వేములవాడ రాజన్న వంటి క్షేత్రాలు ప్రజలందరి విశ్వాసాలకు ప్రతీక అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి



మండలాధ్యక్షుడు మొగిలి మహేష్, పట్టణ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్ము రమేష్, జిట్ట కుమార్, కార్యదర్శి సాయికృష్ణ, ఉప సర్పంచ్ సముద్రాల సాయి కిరణ్, సీనియర్ నాయకులు భూమి రెడ్డి, సారయ్య, కిట్టు గౌడ్, తోట కోటేష్, మంచికట్ల మల్లేష్, జక్కుల శంకర్, జక్కుల అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షులు పెంచికల రమాదేవి, అమరగొండ తిరుపతి, సంకరి రాజేష్, నెల్లి అనిల్, మద్ది పరుశురాములు, జాగిరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో ప్యాక్స్ ను అభివృద్ధి చేసుకుందాం

**- సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్**

**రామడుగు, 29 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి)**

సమిష్టి కృషితో ప్యాక్స్ ను అభివృద్ధి చేసుకుందామని చైర్మన్ కోల రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారంరామడుగు మండల కేంద్రంలో స్థానిక వైశ్య భవన్ లో రామడుగు ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సహకార సంఘం చైర్మన్ కోల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు ఉద్దేశించి మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గ్రామానికి సెంటర్లో ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల విషయంలో సర్పంచులకు ఎటువంటి సహాయం కావాలన్నా సహకార సంఘం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,సహకారం సంఘం పాలకవర్గం సభ్యులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# అశ్విని హాస్పిటల్‌లో ఘనంగా వరల్డ్ హార్ట్ డే వేడుకలు గుండె ఆరోగ్యంపై అవగాహన అవసరం వైద్యులు

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఎల్లారెడ్డిపేటలోని అశ్విని హాస్పిటల్‌లో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ జి. సత్యనారాయణ స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది కలిసి కేక్ కట్ చేసి వరల్డ్ హార్ట్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో అశ్విని హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# దళిత ప్రొటెక్షన్ ఫోర్స్ జిల్లా కన్వీనర్గా మల్యాల వినయ్ సాగర్ ఎన్నిక

**గంగాధర సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర దళిత ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర కమిటీ ఇటీవల సమావేశం నిర్వహించింది. రాష్ట్ర కమిటీ సమావేశానికి మాదరగోని ప్రసాద్ అధ్యక్షతన వహించారు. రాష్ట్ర కమిటీ నాయకులు రమణ పలు జిల్లాల్లో దళితుల భూమి, ఇండ్ల స్థలాల సమస్యలు, వివక్ష దాడులు ప్రస్తావించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర కమిటీ లో తీర్మానం చేశారు. అనంతరం కొండయ్యపల్లి సర్పంచ్ మల్యాల తిరుపతి (వినయ్ సాగర్) ను కరీంనగర్ జిల్లా కన్వీనర్గా తెలంగాణ రాష్ట్ర దళిత ప్రొటెక్షన్ పోర్స్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమణ, ప్రసాద్, అఖిలేష్ కుమార్, లక్ష్మణ్, రామ్ మూర్తి, సురేష్, లింగన్న కనుకరాజ్ గార్లు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ విజయ్ కుమార్

**చిగురు మామిడి/సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి,**

చిగురు మామిడి పోలీస్ స్టేషన్ ను ఏసీపీ విజయ్ కుమార్ మంగళవారం సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, లిస్టులను తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామాలలో సిసి కెమెరాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు పట్ల ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి, దర్యాప్తు చేపట్టాలనీ అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల తో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని సూచించారు. మరియు చిగురుమామిడి మండల కేంద్రంలో ఎస్సీ ,ఎస్టీ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ జగదీశ్వర్, హెడ్ కానిస్టేబుల్ గౌరయ్య, ప్రసాద్, అనసూయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# యాసంగి సాగుకు నీళ్లందని రైతన్న విలవిల.. మల్కపేట 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేయాలి

## - బీజేపీ:జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం

**కోనరావుపేట,సెప్టెంబర్.29 (ప్రజాజ్యోతి)**

కోనరావుపేట మండల పరిధిలోని మల్కపేట రిజర్వాయర్ 9వ ప్యాకేజీ పనులు పెండింగ్ లో ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే పనులు పూర్తి చేసి యాసంగికి సాగునీరు అందించాలని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం ఆధ్వర్యంలో నిమ్మపెల్లి క్రాస్ రోడ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా గొట్టె రామచంద్రం మాట్లాడుతూ.. మల్కపేట రిజర్వాయర్ పరిధిలోని 9వ ప్యాకేజీ పనులు పూర్తి కాకపోవడంతో వచ్చే యాసంగి సీజన్ కు సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలువలు (కెనాల్స్) నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతూ ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారన్నారు. గత 2023 ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతుల సంక్షేమాన్ని విస్మరించడం విచారకరమన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఇప్పటివరకు పరిహారం చెల్లించలేదని, దీంతో వారు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.



పెండింగ్ లో ఉన్న కాలువలు, రిజర్వాయర్ పనులను యుద్ధప్రాతిపదికన వేగవంతం చేసి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నిర్లక్ష్యం వీడకపోతే, పనులు పూర్తి చేసే వరకు, బాధిత రైతులకు పరిహారం చెల్లించే వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు

**గంగాధర సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి)**

మండలంలోని కురిక్యాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ మేరకు కేంద్రానికి వచ్చే పిల్లలు ఇండ్లలో ఉండే వృద్ధులను సెంటర్కు ఆహ్వానించారు. వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదారి రేణుక, సీడీపీవో నరసింగా రాణి, గ్రామ పెద్దలు కదారి కనకయ్య, కార్యదర్శి వనిత పాల్గొన్నారు.



# హిమ్మత్నగర్లో పౌర హక్కుల దినోత్సవం

**గంగాధర సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి):**

గంగాధర మండలం హిమ్మత్నగర్ గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. అధికారులు గ్రామస్తులకు పౌర హక్కులు, స్వేచ్ఛ, సమానత్వంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ బీర్ల ఆనందం మాట్లాడుతూ కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా గ్రామస్థులంతా కలిసిమెలిసి, ఐకమత్యంగా ఉండి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్య క్రమంలో డీటీ రమేష్, ఎంపీవో ప్రత్యూష, గిర్దవార్ సంతోష్ పాల్గొన్నారు.



# వెంకంపల్లిలో ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం

**గంగాధర సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి):**

మండలంలోని వెంకంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని రైతులు అందరూ ఫార్మర్ రిజిస్ట్రీ తప్పకుండా చేసుకోవాలని, లేని యెడల ప్రభుత్వం నుంచి అందే వ్యవసాయ సంబంధ పథకాలకు అర్హులు కారని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రవీందర్, గ్రామ పెద్దలు గుండవెని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా పట్టివేత నలుగురిపై కేసు నమోదు

**ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం రోజు అక్రమంగా ఇసుక రావా నాకు ప్రయత్నించి నలుగురు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డిపేట పోలీసులు తెలిపారు ఎల్లారెడ్డిపేట మండలంలోని పద రా గ్రామంలో రాత్రి సమయంలో మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్నందుకు వారిని పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు గ్రామానికి చెందిన సుధాకర్ తిరుపతి రాజన్నపేట గ్రామానికి చెందిన నర్సింలు బొప్పాపూర్ కు చెందిన కుమార్ పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమేష్ తెలిపారు.



# బూరుగుపల్లిలో ఎరువుల దుకాణాల తనిఖీ: రూ. 3 లక్షల విలువైన ఎరువుల విక్రయాలు నిలిపివేత

**గంగాధర, సెప్టెంబర్ 29: (ప్రజా జ్యోతి)**

గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణంలలో మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. ప్రియదర్శిని పాల్గొన్నారు. ఏడిఏ పలు ఎరువుల దుకాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ తనిఖీల్లో భాగంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సరైన పత్రాలు మరియు రికార్డులు లేని రూ. 3 లక్షల విలువైన ఎరువులను అధికారులు గుర్తించారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు జరుపుతున్న సదరు దుకాణ దారులకు తక్షణమే ఎరువుల అమ్మకాలను నిలిపివేయాల్సిందిగా (స్టాప్ సేల్) నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలో గంగాధర వ్యవసా యాధికారి ఆర్. శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గంగాధర మండల వ్యవసాయాధికారి (ఇూా) ఆర్. శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డుకు ఇరువైపులా చెట్ల తొలగింపు. సర్పంచ్ పోషాల శైలజ సదానందం గౌడ్.

**కాల్వ శ్రీరాంపూర్ సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. మీర్జంపేట్ గ్రామం నుండి .గుంపుల. పోచంపల్లి. గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా గల చెట్లను. సర్పంచ్ పోచాల శైలజ సదానందం గౌడులు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండ మంగళవారం రోజునతొలగిం ప చేశారు. ఆయా గ్రామాల ప్రజలు సర్పంచ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో .వార్డు సభ్యులు. బండ మల్లారెడ్డి. ఉయ్యాల రాజ సాబు. మురళి .రాజమణి రమేష్ తుండ్ల సంపత్ .తదితరులు ఉన్నారు.



# సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి

## - మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్

**వేములవాడ,సెప్టెంబర్,29:ప్రజాజ్యోతి.**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ, ర్యాలీని విజయవంతం చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో కలిసి సీఎం పర్యటన ఏర్పాట్లు, జన సమీకరణపై దిశానిర్దేశం చేశారు.వార్డుల వారీగా జన సమీకరణ బాధ్యతలు తీసుకున్న నాయకులు తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలను సభకు తరలించాలని ఆది శ్రీనివాస్ సూచించారు. నిర్ణయించిన సంఖ్యకు అదనంగా మరో పది మంది వచ్చేలా ప్రణాళిక రూపొందించుకోవాలని చెప్పారు. జన సమీకరణపై మండల, జిల్లా



కమిటీలతోపాటు రాష్ట్ర కమిటీ కూడా సమీక్షించే అవకాశం ఉందన్నారు.ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేసే బాధ్యతను తీసుకోవాలని, వార్డుల వారీగా సమన్వయం చేసుకుని పెద్ద సంఖ్యలో



ప్రజలు తరలివచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

# సీఎం సారూ... బడి భవనం మంజూరు చేయండి

## - గ్రామ బడి భవనం కోసం యువకుల తండ్లాట

## - ప్రమాదకరంగా మారిన ఓల్డ్ స్కూల్ బిల్డింగ్ ను వెంటనే తొలగించాలనీ విన్నపం

## - సిరిసిల్లకు సీఎం రాక సందర్భంగా పోస్ట్‌కార్డుతో కొలనూర్ యువకుల విజ్ఞప్తి

**కొనరావుపేట,సెప్టెంబర్.29(ప్రజాజ్యోతి)**

సీఎం సారూ.. మా ఊరి పిల్లలకు ఓ బడి భవనం మంజూరు చేయండి" అంటూ కొనరావుపేట మండలం కొలనూర్‌కు చెందిన దాసరి నరేష్, గాజుల శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈరోజు సిరిసిల్ల పర్యటనకు వస్తున్న సీఎంకు పోస్ట్‌కార్డు ద్వారా తమ గ్రామ పాఠశాల దుస్థితిని తెలియజేశారు.ఆరేండ్లుగా హామీలకే పరిమితమైన కొత్త హై స్కూల్ భవన నిర్మాణాన్ని ఇకనైనా పట్టాలెక్కించాలని విజ్ఞప్తి చేశారు. పాత స్కూల్ బిల్డింగ్ ఎప్పుడు కూలుతుందో తెలియక ఉపాధ్యాయులు,విద్యార్థులు భయంతో బిక్కు బిక్కు మంటూ విద్యాభ్యాసం సాగిస్తున్నారని,ప్రమాదకరంగా మారిన పాత స్కూల్ బిల్డింగ్ ను వెంటనే కూల్చేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సీఎం కు యువకులు మొరపెట్టుకున్నారు.

### 35 ఏళ్ల భవనం.. ఐదారేండ్లుగా రేకుల షెడ్లలో చదువులు

కొలనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం సుమారు 4 దశాబ్దాల ఏళ్ల క్రితం నిర్మించారు. శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారడంతో గత ఐదేళ్లుగా వినియోగానికి దూరమైంది. దీంతో 90 మందికి పైగా విద్యార్థులు రేకుల షెడ్లలోనే చదువుకుంటున్నారు. కొలనూర్‌తో పాటు మర్తన్నపేట, గొల్లపల్లి, రామన్నపేట గ్రామాల విద్యార్థులకు ఈ పాఠశాలే ఆధారం.వేసవిలో రేకుల షెడ్లు భరించలేని వేడితో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. సౌకర్యాల లేమితో విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల వైపు మళ్లుతుండటంతో పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ప్రభుత్వ బడిలో చదవాల్సిన పిల్లలు.. భవనం లేక ప్రైవేటు బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

### ఐదేండ్లుగా హామీలు... షురూ కానీ పనులు

కొత్త భవనం నిర్మిస్తామని పలుమార్లు హామీలు ఇచ్చినా ఇప్పటివరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని యువకులు ఫిర్యాదు చేశారు. ఒకటో, రెండో గదులు అంటూ ఊరిస్తూ కాలం ఎల్లదీస్తున్నారని యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పాత భవనాన్ని తొలగించి, అన్ని




వసతులతో కొత్త ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాన్ని మంజూరు చేసి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని సీఎంను కోరారు.

### 800 మీటర్ల రోడ్డుకూ దిక్కులేదు

దశాబ్దకాలంగా కొలనూర్‌చిన్నబోనాల గ్రామాలకు శాశ్వత రోడ్డు కోసం పోరాడుతున్నాం.కొలనూర్‌చిన్నబోనాల గ్రామాలను కలిపే సుమారు 800 మీటర్ల రహదారి దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ రహదారిని తారు రోడ్డుగా అభివృద్ధి చేయాలని కూడా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. వేములవాడ - సిరిసిల్ల నియోజకవర్గాలను కలిపే ఈ వ్యూహాత్మక రోడ్డు మార్గం అభివృద్ధి చేస్తే వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు.

### సీఎం దృష్టికి తెస్తేనే ... పరిష్కారం లభిస్తుందని భావించా

బడి భవనం కోసం అనేక ప్రయత్నాలు చేసి విఫలమయ్యాం.ఈనెల 30న రేవంత్ రెడ్డి తొలిసారిగా సిరిసిల్ల కు వస్తున్నారని తెలిసి ఆయన దృష్టికి తేవాలనుకున్నాం. అందుకే స్వయంగా తనకే మా గ్రామ బడి సమస్యను ఆయనకు తెలియజేయాలని భావించి పోస్ట్ కార్డు ద్వారా తెలియజేశాను.

### ప్రమాదంబారిన పడకముందే దెబ్బతిన్న స్కూలు బిల్డింగ్ ను



### కూల్చాలి

విద్యార్థులు ప్రమాదంబారిన పడకుండా ఉండేందుకు వెంటనే దెబ్బతిన్న స్కూలు బిల్డింగ్ ను కూల్చాలి.

### రేకుల షెడ్డులలో తరగతుల నిర్వహణతో

విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉక్కపోత, ఎండ వేడి తట్టుకోలేక తరచూ అనారోగ్యం బారిన పడుతున్నారు. అన్ని వసతులతో కొత్త బడి భవనం సాధ్యమైనంత త్వరగా నిర్మించి ఐదారెండ్లుగా రేకుల షెడ్లలో సాగుతున్న విద్యకు ముగింపు పలకాలనీ అన్నారు.

# రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

## సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్

**చిగురు మామిడి/సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి,**

రైతుల సంక్షేమం కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిరంతరం పనిచేస్తుందని సింగిల్ విండో చైర్మన్ చిట్టు మల్ల రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన అర్ధ వార్షిక మహాసభ సమావేశంలో వారు మాట్లాడుతూ... రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని రైతులు తాము తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం మరింత అభివృద్ధి చెందడానికి కృషి చేయాలని చెట్టుమల్ల రవీందర్ అన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందేట్టుగా, చూస్తామని, మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చిగురుమామిడి మండలంలో నూతన గోదాములు, రైస్ మిల్లులు నిర్మాణాలు, సోలార్ ప్లాంటేషన్ ఏర్పాటు పనుల కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ లు ఆకవరం భవాని, మార్క రాజ్ కుమార్ గౌడ్, చింతపూల నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అందే సురేష్, సాంబారి భారతమ్మ,కాటం సంపత్ రెడ్డి,అలువాల శంకర్, అల్లెపు సంపత్,డిసిసి కార్యదర్శి బడుకోలు దేవేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు పోటు మల్లారెడ్డి,చాడ మహిపాల్ రెడ్డి,పిల్లి కొమురయ్య, శ్రీరామోజు రాజకుమార్, కుతాటి తిరుపతి, లక్ష్మి, సాయన్న,కనగండ్ల శ్రీనివాస్,బాల్ రెడ్డి, మర్రి శ్రీనివాస్, భాగ్య, పరశు



రాములు,సంఘం ఇన్చార్జి సీఈఓకుమారస్వామి,సహకార సంఘం అధికారులు రైతులు పాల్గొన్నారు.

# తోటి జర్నలిస్టుకు ఆపదొస్తే.. మేమున్నాము

### - మెట్ పల్లి ఐజేయూ ప్రెస్ క్లబ్

### - గాయపడిన జర్నలిస్టు నాగరాజుకు రూ.22 వేల ఆర్థిక సాయం





**మెట్‌పల్లి, సెప్టెంబర్ 29,ప్రజా జ్యోతి:**

జర్నలిస్టు కష్టాల్లో ఉంటే తామున్నామంటూ ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అండగా నిలిచింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజును ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న నాగరాజుకు ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.22,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు.. మెరుగైన వైద్యం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

**జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం**

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో వారి కుటుంబాలకు అండగా నిలవడం జర్నలిస్టు సంఘాల బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఒక్కటిగా నిలిచిన జర్నలిస్టు సమాజం తోటి జర్నలిస్టు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో జర్నలిస్టు సమాజం ఒక్కటిగా స్పందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. నాగరాజు త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్తో పాటు ప్రింట్ మీడియా ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. నాగరాజుకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని వారు ఆకాంక్షించారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ ఉన్నతాధికారులు

**వేములవాడ,వేములవాడ,2:ప్రజాజ్యోతి.**

రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో మంగళవారం రోజున మల్టీ జోన్× ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఐపీఎస్., వీ.బీ. కమలాసన్ రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్) ఓఎస్డీ ఐఎస్‌డబ్ల్యూ ,డైరెక్టర్ టీజిఐసీసీసీ , సీఎం భద్రత విభాగం ఎస్పీ చక్రవర్తి , జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే , కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం హెలిప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గంలో రిహార్సల్స్ నిర్వహించి, రూట్ క్లియరెన్స్, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల కాన్వాయ్ రాకపోకలు, బారికేడ్ల ఏర్పాటు తదితర భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు.





# ధర్మారంలో భూ సర్వే పనులను పరిశీలించిన ఆర్‌డీఓ

**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

కోరుట్ల మండలంలోని ధర్మారం గ్రామంలో కొనసాగుతున్న భూ సర్వే పనులను కోరుట్ల ఆర్‌డీఓ ఎల్. జీవాకర్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణ చైతన్య, సర్పంచ్ రంజిత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సరిహద్దులు, భూముల హద్దుల నిర్ధారణ ప్రక్రియను అధికారులు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. భూ సర్వే పనులు పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించేలా సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# ఓ స్త్రీ.. ఇది నీకు తగునా?

## - ప్రశ్నార్థకంగా మారిన మానవ సంబంధాలు..

## - చిన్నారుల భవిష్యత్తుపై నీలి నీడలు

## - పెళ్లి అంటేనే జంకుతున్న యువకులు

**మల్యాల,సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి :**
పవిత్రమైన బంధాలు, నమ్మకాల పునాదులపై నిర్మితమయ్యే మానవ సంబంధాలు నేడు తీవ్ర విచ్ఛిన్నానికి గురవుతున్నాయి. క్షణికావేశాలు, తాత్కాలిక ఆకర్షణల కోసం క్రమబద్ధమైన సంసార జీవితాన్ని బలిపీఠంపై ఎక్కిస్తున్న సంఘటనలు సమాజాన్ని కలవరపెడు తున్నాయి. మల్యాల మండలంలో వరుసగా జరుగుతున్న ఘటనలు మానవాళి ముక్కున వేలు వేసుకునేలా ఉంటున్నాయి. “ఓ స్త్రీ.. ఇది నీకు తగునా?“ అని సమాజం నిలదీసేలా సాగుతున్న కొన్ని దారుణ వైపరీత్యాలు కుటుంబ వ్యవస్థను పాతాళానికి నెట్టేస్తున్నాయి. మల్యాల మండలంలోని ఓ గ్రామంలో తాజాగా మిస్సింగ్ కేసుగా నమోదైన కేసును పోలీసులు చేదించే సమయంలో ఇద్దరు పిల్లలు కలిగిన తల్లి పక్కింటి అబ్బాయితో లేచిపోయి స్టేషన్ కు రావడం స్థానికంగా దుమారం లేపింది. భర్త అందుబాటులో ఉండి ఆర్థికంగా ఎలాంటి సమస్య లేకుండా ఉన్న ఆ కుటుంబంలో చిచ్చు ఎలా మొదలైందో కానీ పక్కింటి అబ్బాయి రూపంలో వారి జీవితాలను కాకావికలం చేసింది. యవ్వనం సరే వృద్ధాప్యంలో తన పరిస్థితి ఏంటి అని ఆలోచన లేకుండా ఓ స్త్రీ వేసిన తప్పటడుగు ఆ కుటుంబాన్ని అధఃపాతాలానికి నెట్టేసింది.



### చిన్నారుల భవిష్యత్తుపై నీలి నీడలు

తల్లిదండ్రుల స్వార్థం, నైతిక విలువల క్షీణతకు ఏ పాపం ఎరుగని అమాయక చిన్నారులు బలైపోతున్నారు. అమ్మానాన్నల ప్రేమ, రక్షణ లభించాల్సిన వయసులో వారి బాధ్యతారాహిత్యం వల్ల పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. మానసిక వేదన, సరైన పోషణ లేకపోవడం, చదువుకు దూరమవ్వడం వంటి పరిణామాలు వారి జీవితాలపై తీవ్రమైన నీలి నీడలను పరుస్తున్నాయి. తల్లి దారి తల్లి చూసుకొని పక్కింటి అబ్బాయితో వెళ్లిపోతే యవ్వనం మీద ఉన్న తండ్రి మరొక పెళ్లి చేసుకుంటే ఆ పిల్లల పరిస్థితి అనాధాల కంటే అధ్వానంగా మారుతుంది. చేసేదేమీ లేక తాను కూడా ఒంటరిగా మిగిలితే తల్లి చేసిన తప్పుకు జీవితాంతం తలదించుకొని బతకాల్సిన పరిస్థితి ఆ పిల్లలది. తల్లిదండ్రుల తప్పులకు ఈ చిన్నారులు ఏ నేరం చేశారని అనుభవించాలి? అనే ప్రశ్నలు ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తున్నాయి.

### సక్రమమైన బంధాన్ని వదిలి.. అక్రమానికే మొగ్గు!

నమ్మకంతో అడుగుపెట్టిన పెళ్లి పీటలను, అగ్నిసాక్షిగా చేసుకున్న ప్రమాణాలను పక్కనపెట్టి, అక్రమ సంబంధాల వైపే మొగ్గుచూపుతున్న ధోరణి ఇటీవల సమాజంలో పెరిగిపోతోంది. కుటుంబ పరువు, జీవిత భాగస్వామి నమ్మకం, పిల్లల భవిష్యత్తు కంటే వ్యక్తిగత స్వార్థమే పరమావధిగా భావిస్తుండటంతో నైతిక విలువలు పూర్తిగా అడుగంటిపోతున్నాయి. సక్రమంగా సాగుతున్న సంసారాన్ని కూల్చుకుని, దారి తప్పే నిర్ణయాలు చివరకు కుటుంబాల విచ్ఛిన్నానికే దారితీస్తున్నాయి. తనకు ఉన్నదాంట్లో పిల్లలకు భార్యకు పెద్దపీట వేస్తూ ఆర్థిక భారం మోస్తున్న భర్త కు చివరికి నమ్మకద్రోహం మిగులుతుంది. అందరూ స్త్రీమూర్తులు అలా లేకపోయినా సమీపంలో జరిగే ఘటనలు కొన్ని కలవర పెడుతున్నాయి.

### పెళ్లి అంటేనే యువకుల్లో వణుకు!

సమాజంలో వరుసగా వెలుగుచూస్తున్న ఇలాంటి దారుణాలు నేటి యువతపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ఒకప్పుడు పవిత్రంగా భావించిన వివాహ వ్యవస్థపై యువకుల్లో తీవ్ర భయం, అపనమ్మకం ఆవహిస్తున్నాయి.“రేపు నా జీవితంలోనూ ఇలాగే జరిగితే పరిస్థితి ఏంటి?“ అనే ఆందోళన వారిని వెంటాడుతోంది. ఆర్థిక ఇబ్బందులు,మానసిక ఒత్తిళ్లు, చట్టపరమైన చిక్కులు, నమ్మకద్రోహాల వార్తలు చూసి పెళ్లి పేరు వింటేనే యువత జంకే పరిస్థితి దాపురించింది.

### పరిష్కారం దిశగా..

కుటుంబం అనేది కేవలం ఇద్దరి కలయిక మాత్రమే కాదు. అది రాబోయే తరాల నాణ్యతను, సమాజ భవిష్యత్తును నిర్ణయించే శక్తి. బంధాలలో నమ్మకం, పారదర్శకత, పరస్పర గౌరవం తగ్గినప్పుడే ఇలాంటి వ్యవస్థాగత లోపాలు బయటపడతాయి. నైతిక విలువలను పునరుద్ధరించుకుంటూ, సమస్యలు వచ్చినప్పుడు వివేకంతో పరిష్కరించుకోకపోతే రాబోయే రోజుల్లో కుటుంబ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలే ప్రమాదం ఉందని సామాజిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. దీంతో పాటుగా రాజ్యాంగంలో స్త్రీలకు ఉన్న చట్టాలను సవరణలతో పాటుగా అమాయకులైన పురుషులకు న్యాయం చేస్తూ అన్యాయంగా వ్యవహరిస్తున్న స్త్రీల తీరును న్యాయ స్థాన నిపుణులు గమనించాల్సిందిగా కోరుతున్నారు. చట్టం అందరికీ సమానమే అనే వాదనను వినిపిస్తున్నారు.

# ఎరువుల నిల్వలపై వ్యవసాయశాఖ తనిఖీలు



**కొడిమ్యాల,సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):**
మండలంలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలతో పాటు కొడిమ్యాల, పూడూరు సింగిల్ విండో కార్యాలయాల్లో ఎరువుల నిల్వలను మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి మంగళవారం తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లు, బిల్లులు, ఎరువులు, పురుగుమందుల నిల్వలను పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా అనుమతి లేని కంపెనీల ఉత్పత్తులను నిల్వ చేసినా, లైసెన్సులో నమోదు కాని ఎరువులను విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు విక్రయించినా ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

**రాయికల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల నివేదిత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి అవసరాలను గుర్తించి, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ, జిల్లా అధ్యక్షులు అన్నవేణి వేణు, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాణావత్ తిరుపతి నాయక్, రాయికల్ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి, రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్, సీనియర్ నాయకులు రొట్టె శ్రీధర్, కదర్ల శ్రీనివాస్, భయ్యాని అంజి తదితరులు పాల్గొన్నారు.



## కూలి పనికి వచ్చి.. అనారోగ్యంతో వ్యక్తి మృతి

**మల్లాపూర్ సెప్టెంబర్ 29,ప్రజాజ్యోతి :**

కూలి పని చేసుకోవడానికి వచ్చి అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా వేంకటాద్రిపాలెంకు చెందిన పాషం వెంకటేశ్వర్లు (48) కూలి పనుల నిమిత్తం రెండు నెలలుగా ధర్మారం గ్రామంలో ఉంటూ పనిచేస్తున్నాడు. సోమవారం ధర్మారం బస్టాండ్ వద్ద వాంతులు చేసుకుని ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో స్థానిక ఆర్ఎంపీ వద్ద ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో వెంకటేశ్వర్లు మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఎలాంటి అనుమానం వ్యక్తం చేయలేదని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై బి. ప్రకాష్ తెలిపారు.



# ఏఐతో అవకాశాలు.. నైపుణ్యాలతో భవిష్యత్






**కొడిమ్యాల,సెప్టెంబర్ 29,(ప్రజాజ్యోతి):**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ఐటీ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, విద్యార్థులకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని ఏటోస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్, ఎగ్జిక్యూటివ్ కోచ్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని నాచుపల్లి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఏఐ యుగంలో ఐటీ కెరీర్‌కు సిద్ధం కావడం'పై కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ప్రాజెక్టులను పరిశ్రమకు చేకూరే ప్రయోజనాలను వివరించేలా రూపొందించాలని తెలిపారు. స్టేజ్ ఫియర్‌ను అధిగమించడం, ఇంటర్వ్యూలను సమర్థంగా ఎదుర్కోవడం, లింక్డ్ఇన్ వంటి ప్రొఫెషనల్ వేదికలను సద్వినియోగం చేసుకోవడంపై సూచనలు చేశారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరసింహ మాట్లాడుతూ నిపుణుల సూచనలు పాటిస్తూ విద్యార్థులు కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం శ్రీనివాసరావును ప్రిన్సిపాల్, విభాగాధిపతులు సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాయికల్ మండలంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### - ఆహారం, పారిశుద్ధ్యం, హాజరు, మౌలిక వసతుల పరిశీలన

### - విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత: కలెక్టర్ బి. సత్యప్రసాద్









**రాయికల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్‌పూర్, ఒడ్డెలింగాపూర్ గ్రామాల్లోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పాఠశాలల నిర్వహణ, ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులువిద్యార్థుల హాజరు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వంటశాలల పరిస్థితులను పరిశీలించి, అవసరమైన చోట ఆధునీకరణ పనులను త్వరగా చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా, మౌలిక వసతుల్లో లోపాలు ఉన్నాయా అనే అంశాలను నిరంతరం పరిశీలించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన దుప్పట్లు, ఇతర వసతులను ముందుగానే సమకూర్చాలని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవనాల్లో అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఉప్పుమడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను వేగవంతం చేసి నెలలోపు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి. నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో నాగార్జున, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ సవరణ సాధన మహాసభను విజయవంతం చేయాలి

## - మాలలకు రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలి

## - మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు పిలుపు

**కోరుట్ల, సెప్టెంబర్ 29 ప్రజాజ్యోతి**

రోస్టర్ విధానంలో మార్పులు తీసుకువచ్చి మాలలకు ఉద్యోగ, ఇతర రిజర్వేషన్ల విషయంలో న్యాయం చేయాలని మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు ప్రభుత్వాన్ని కోరారు. రోస్టర్ సవరణ సాధన కోసం నిర్వహించనున్న మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రోస్టర్ సవరణ సాధన మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ, ప్రస్తుత రోస్టర్ విధానం కారణంగా మాలలకు ఉద్యోగాలు, ఇతర రిజర్వేషన్ అవకాశాల విషయంలో అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం రోస్టర్ విధానాన్ని సమీక్షించి అవసరమైన సవరణలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి రోస్టర్ విధానంలో సవరణలు చేపట్టి మాలలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో పాటు, సమస్యను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల దృష్టికి తీసుకెళ్లేందుకు రోస్టర్ సవరణ సాధన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**- ఉస్మానియా యూనివర్సిటీలో భారీ బహిరంగ సభ**

రోస్టర్ సవరణ సాధనలో భాగంగా నవంబర్ 4వ తేదీన



హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు రాహుల్ రావు తెలిపారు. ఈ సభకు రాష్ట్రంలోని మాలలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని ఆయన కోరారు.రోస్టర్ సవరణ కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలిచి, మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ద్వారా లభించే అవకాశాలు అర్హులైన వారికి సమానంగా అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రోస్టర్ సవరణ సాధన రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, మాల స్టూడెంట్ జేఏసీ వైస్ చైర్మన్ భక్తుల రమేష్, మాల స్టూడెంట్ జేఏసీ వైస్ చైర్మన్ పండుగ భాను, మాల స్టూడెంట్ జేఏసీ కన్వీనర్ బత్తుల దిలీప్, మాల స్టూడెంట్ జేఏసీ ఓయూ చైర్మన్ దాసరి రవి, నాయకులు ఉయ్యాల శోభన్, బద్ది మురళి, సామల వేణుగోపాల్, బలిజ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల నివారణ సాధ్యం జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్

**రాయికల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల నివారణ సాధ్యమవుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో హెచ్ఐవి, టీబీ, పలు రక్త పరీక్షల వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తు పరీక్షలతోనే వ్యాధుల గుర్తింపు, చికిత్స చేయడానికి వీలవుతుందని అన్నారు..ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు, ఎక్స్ రే, బిపి, డయాబెటిస్ పరీక్షలను చేయించుకోవాలని సూచించారు.. అనంతరం గ్రామంలో మొబైల్ ఎక్స్ రే ద్వారా 72 మందికి పరీక్షలు చేశారు.. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి కస్తూరి సతీష్, సుప్రియ సర్పంచ్ గౌతమి, ఉప సర్పంచ్ వినయ్, సిహెచ్ఓ సత్యవేద సూపర్ వైజర్స్ శ్రీనివాస్, ఉమారాణి ఐసీటీసీ కౌన్సిలర్ మహిపాల్ టెక్నీషియన్ వికాస్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూపతిపూర్ పీఏసీఎస్‌లో సర్వసభ్య సమావేశం

## - పీఏసీఎస్ అధ్యక్షులు ఏనుగు ముత్యంరెడ్డి...

**రాయికల్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి)**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ భూపతిపూర్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం మంగళవారం సంఘం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు 202526 వార్షిక నివేదికను సభ్యుల ముందుంచారు. సంఘం ద్వారా దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలతో పాటు ఎరువుల విక్రయాల ద్వారా వార్షిక సంవత్సరంలో రూ.8.33 కోట్ల వ్యాపార టర్నోవర్ నమోదైనట్లు తెలిపారు. నామినేటెడ్ పాలనకు స్వస్తి పలకాలి సంఘం అధ్యక్షులు ఏనుగు ముత్యం రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాల్లో నామినేటెడ్ వ్యవస్థ ఉండకూడదని, రాజకీయ జోక్యం లేకుండా సంఘాల నిర్వహణ జరగాలని అన్నారు. సహకార సంఘాల చట్టం1964 ప్రకారం ప్రత్యక్ష ఎన్నికల ద్వారా పాలకవర్గాలను ఎన్నుకోవాల్సి ఉన్నప్పటికీ, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారా పాలన సాగాలని, నామినేటెడ్ పాలన సహకార సంఘాల ప్రజాస్వామ్య వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిదని ఆయన అన్నారు. సహకార సంఘాల పాలకవర్గాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.



# బీర్‌పూర్ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం: మండల విద్యాధికారి నాగభూషణం

**బీర్ పూర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

బీర్‌పూర్ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మండల స్థాయి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాజ్ఞాన సమీక్షా సమావేశం అత్యంత ప్రాధాన్యతతో నిర్వహించబడింది. మండల విద్యాధికారి ఎస్. నాగభూషణం ఆధ్వర్యంలో సాగిన ఈ విద్యా సదస్సులో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వనరుల కేంద్ర సిబ్బంది మరియు సమూహ వనరుల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థుల పునాది విద్యా ప్రమాణాలను పటిష్టం చేయడమే మన మొదటి కర్తవ్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలోనే పిల్లలకు అక్షరాస్యత, గణిత సంఖ్యాజ్ఞానాన్ని సులువుగా నేర్పించడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు.పిల్లల చదువులో ఆశించిన మార్పులు తీసుకురావడానికి ఉపాధ్యాయులు నిరంతర పర్యవేక్షణ చేయాలని, వారి మానసిక స్థాయికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను అవలంబించాలని సూచించారు. పాఠశాలల సర్వాంగీణ వికాసానికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు మరియు విద్యా సిబ్బంది అందరూ సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# ధాన్యపు కొనుగోళ్లపై అవగాహన సదస్సు

**బీర్ పూర్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి):**

సారంగాపూర్ మండల జాగృతి మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మార్కెటింగ్ కమిటీ సభ్యులు మరియు గ్రామ సంఘాల సహాయకులకు సారంగాపూర్, బీర్ పూర్ మండలాల వానాకాలం 2026-2027 ధాన్యపు కొనుగోళ్లపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి సునీత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోళ్లు సజావుగా సాగాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధరతో పాటు, సన్న రకం వరి ధాన్యానికి అదనపు ప్రోత్సాహకం (బోనస్) అందేలా చూడాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, మండల ప్రాజెక్ట్ మేనేజర్, సంఘాల సమన్వయకర్తలు, మార్కెటింగ్ వనరుల వ్యక్తులు మరియు మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



